పత్రికాప్రకటన                                                                                    కాకినాడ, ఫిబ్రవరి 28, 2019.

జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు పరిశీలన ప్రక్రియను ముమ్మరంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు.

గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది, అడిషనల్ సిఇఓ సుజాతా శర్మ జిల్లా కలక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ జాబితాల నమోదు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులు పరిశీలన, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ కార్యక్రమ ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు పరిశీలన ముమ్మరం చేసేందుకు అదనపు సిబ్బందిని డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించాలని సూచించారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో ఫారమ్ -7 దరఖాస్తులు దాఖలు కావడంతో సందేహాలు వ్యక్తం చేస్తూ దరఖాస్తులపై మరింత నిశితంగా పరిశీలన జరిపి తమకు నివేదించాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా పాల్గొంటూ జిల్లాలో ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తులను పరిశీలన ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని, రెండు రోజుల్లో అప్‌లోడింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలియజేశారు. జిల్లాలో ఫారమ్-7 దరఖాస్తులు అధిక సంఖ్యలో నమోదైన చోట్ల ప్రత్యేక పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో రాజమహేంద్రవరం రూరల్ రిటర్నింగ్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉండడం వలన క్లెయిమ్‌ల పరిశీలన జాప్యమవుతోందని పోస్టు భర్తీ కొరకు కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, సబ్ కలక్టర్‌లు సాయికాంత్ వర్మ, వి.వినోద్ కుమార్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, రంపచోడవరం, ఐటిడిఏ పిఓ నిషాంత్ కుమార్, డిఆర్ఓ యం.వి.గోవిందరాజులు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )